**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.24-03-2018.**

# మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్

ది.18.03.2018న విజయవాడ, కృష్ణలంక, మెట్టబజార్‌లో వద్ద ఒక ఇంట్లో ఒక మహిళ హత్య చేయబడి ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు కృష్ణలంక పోలీసు వారు సంగటనా స్థలానికి చేరుకుని విచారించగా సుమారు 30 సంవత్సరాల వయస్సుగల ఆమె చనిపోయి ఉన్నట్లు మరణానికి గల కారణాలు ఏమియు తెలియనప్పటకి అనుమానాస్పద కేసుగా కృష్ణలంక పోలీసువారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.

వివరాల్లోకి వెళితే..మృతురాలు పేరు జక్కమూరి నాగమణి అలియాస్ సోభా(30) గత ఒక నెల నుండి కృష్ణలంక మెట్లబజార్‌లో అద్దె ఇంట్లొ ఉంటుండగా ఈమెకు గతంలో చిత్తు కాగితాలు వేరుకుని జీవిస్తుండగా పాలవంచకు చెందిన రాముతో ప్రేమవివాహం చేసుకుని పాలవంచ వెళ్ళి కాపురం చేస్తుండగా వారికి ఇద్దరు మగపిల్లలు సంతానం కలిగారు తన భర్త అనారోగ్యం కారణంగా మృతి చెందగా తన ఇద్దరు పిల్లలను కొత్తగుడెం హాస్టల్‌లో జాయిన్‌చేసి ప్రస్తుతం మైలవరంలో ఉంటున్న తన స్నేహితురాలు నాగమణిదగర్గకు వచ్చి వెళ్ళుతున్న సందర్భంలో నాగ మణి భర్త అయిన తోటమాలి ప్రతాప్ కుమార్ స్టీలు గిన్నెల వ్యాపారం చేస్తుండగా జక్కమూరి నాగమణితో అక్రమ సంబంధం ఏర్పరుచుకుని తన సొంత భార్య నాగమణిని వదిలి పాలవంచ వెళ్ళి అక్కడ జక్కమూరి నాగమణితో ఉంటూ స్టీలు గిన్నెల వ్యాపారం చేస్తుండగా అక్కడ తన వ్యాపారం సరిగ్గా సాగక పోవడంతో అక్కడ నుండి విజయవాడ, కృష్ణలంకలోని మెట్ల బజార్‌లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని అమెతో సహజీవనం సాగిస్తున్నాడు.

ఈ క్రమంలో మృతురాలైన జక్కుమూరి నాగమణి అలియాస్ సోభా గత మూడు నెలల నుండి ముద్దాయి అయిన తోటమాలి ప్రతాప్ కుమార్‌ను తన మోదటి భార్య అయిన నాగమణి దగ్గరకు వెళ్ళుతున్నాడని అతనిని వేదించుచుండగా అది బరించలేక ప్రతాప్ కుమార్ నాగమణిని ఎలాగైనా వదిలిచుకోవాలనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం ది.15.03.2018వ తేది రాత్రి సమయంలో నాగమణి అలియాస్ సోభా నిద్రించుచున్న సమయంలో నాగమణి చున్నీతో బలవంతంగా ఆమె పీకకు బిగించి చంపి వేసి ఎవరికీ అనుమానం రాకుండా అక్కడి నుండి పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఇనెస్పెక్టర్ గారికి వచ్చిన సమాచారం మేరకు ది.24.03.2018వ తేది మైలవరం బైపాస్ రోడ్డు వద్ద నిందితుడైన తోటమాలి ప్రతాప్ కుమార్(32)ను గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా అండ్ ఆర్డర్-2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ షేక్ నవాబ్ జానీ గారు, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ కె.శ్రీనివాస రావు గారు, కృష్ణలంక ఇనెస్పెక్టర్ శ్రీ చంద్రశాఖర్ రావు గారు పాల్గొన్నారు.

--xx--